

**అబద్ధపు హామీలతో గెలిచి..**
**అక్రమాలకు తెరలేపుతారా?** 5


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 2 సంచిక - 292 బుధవారం18 ఫిబ్రవరి 2026 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# గ్లోబల్ మ్యానుఫాక్చరింగ్ కేంద్రంగా హైదరాబాద్

## బయో ఏషియా సదస్సు ప్రారంభంలో సిఎం రేవంత్

**నాణ్యమైన విద్యాసంస్థలకు నెలువుగా నగరం**

**జీవవిజ్ఞాన రంగంలో రూ.73,000 కోట్లకు పైగా పెట్టుబడులు**

**రెండేళ్లుగా స్పష్టమైన విజన్‌తో ముందుకు వెళుతున్నాం**




హైదరాబాద్, **ఫిబ్రవరి 17 (జర్నలిస్ట్ వార్త):**
హైదరాబాద్ అంటే చార్మినార్.. బిర్యానీ.. ఫార్మా.. సాఫ్ట్‌వేర్ అని గుర్తు.. కానీ ఇవాళ గ్లోబల్ మాన్యుఫాక్చర్‌కి కేంద్రంగా మారిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాణ్యమైన విద్యాసంస్థలు.. ఇక్కడ ఉన్నాయి.. హైదరాబాద్ క్యాపబుల్ సెంటర్‌గా మారిందన్నారు. హైటెక్స్‌లో బయో ఏషియా 2026 సదస్సును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ముందస్తు విజన్, పాలసీతో ముందుకు వెళుతున్నామని అన్నారు. గత రెండు సంవత్సరా ల్లోనే, జీవవిజ్ఞాన రంగంలో రూ.73,000 కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్నారు. కొద్ది వారాల క్రితం

**మిగతాది 2లో..**

### ఫ్రాన్స్ భారత్‌కు దశాబ్దాలుగా

# వ్యూహాత్మక భాగస్వామి

**ఫ్రాన్స్ సహకారంతో ఎవరెస్ట్ అంత ఎత్తుకు వెళ్లే హెలికాప్టర్ తయారుచేస్తాం: మోదీ**

**ముంబైలో ద్వైపాక్షిక అంశాలపై మోదీ, మేక్రాన్ చర్చలు**

**భారత్, ఫ్రాన్స్ సంబంధాలు ప్రత్యేకమైనవి అన్న మోదీ**



**ఫిబ్రవరి 17 (జర్నలిస్ట్ వార్త):**
ఫ్రాన్స్ సహకారంతో ఎవరెస్ట్ అంత ఎత్తుకు వెళ్లగలిగే హెలికాప్టర్‌ను తయారుచేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ముంబైలోని లోక్ భవన్‌లో సమావేశమైన ప్రధాని మోదీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ద్వైపాక్షిక అంశాలపై చర్చించారు. అంతకుముందు, కర్ణాటకలోని వేమగల్‌లో ఎయిర్ బస్ హెచ్-125 హెలికాప్టర్ల తయారీ అసెంబ్లీ లైన్‌ను మోదీ, మేక్రాన్ కలిసి వర్చువల్‌గా ప్రారంభించారు.ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, భారత్, ఫ్రాన్స్ సంబంధాలు ప్రత్యేకమైనవని అన్నారు. ఆ దేశం దశాబ్దాలుగా భారతదేశానికి వ్యూహాత్మక భాగస్వామిగా ఉందని అన్నారు. కాగా, మేక్రాన్ తన పర్యటనలో భాగంగా ఢిల్లీలో జరగనున్న 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో పాల్గొననున్నారు. మేక్రాన్ నేటి నుంచి మూడు రోజుల పాటు భారత్‌లో పర్యటించనున్నారు.

### నాలుగు వారాల్లో

# లొంగిపోండి

**ప్రత్యూష మృతి కేసులో నిందితుడు సిద్దార్థ రెడ్డికి సుప్రీం ఆదేశం**

**హైకోర్టు తీర్పుతో ఏకీభవించిన సుప్రీం ధర్మాసనం**

**రెండేండ్ల జైలు శిక్ష ఖరారు**

**ప్రత్యూష ఆత్మహత్య కేసులో దాదాపు 24 ఏళ్ల తరువాత తుది తీర్పు**

**2002లో సిద్దార్థ రెడ్డితో కలిసి ఆత్మహత్యకు పాల్పడ్డ ప్రత్యూష**




# 19న ఢిల్లీకి సిఎం రేవంత్

**కాంగ్రెస్ అగ్రనేతలతో భేటీకి పిలుపు**

**కేబినేట్‌లో మార్పులు, చేర్పులుపై ఊహాగానాలు**



హైదరాబాద్, **ఫిబ్రవరి 17 (జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకోబోతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ బృందం ఈ నెల 19న ఢిల్లీకి వెళ్లనుంది. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మారుతున్న రాజకీయ సమీకరణలు, పార్టీ బలోపేతం , భవిష్యత్తు కార్యాచరణపై చర్చించేందుకు ఏఐసీసీ అగ్ర నాయకత్వం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రివర్గంలోని పలువురు కీలక మంత్రులు ఈ పర్యటనలో పాల్గొనబోతున్నారు. వీరితో పాటు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కూడా ఈ సమావేశంలో భాగస్వామి కానున్నారు. 19వ తేదీ ఉదయం ఢిల్లీకి చేరుకోనున్న వీరు,

**మిగతాది 2లో..**

# విశాఖకు రాష్ట్రపతి

**స్వాగతం పలికిన గవర్నర్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్ష-2026లో ముఖ్య అతిథిగా హాజరు**

**నగరంలో కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లు**

**మిలన్ పరేడ్‌తో పాటు పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న రాష్ట్రపతి**



విశాఖపట్నం **ఫిబ్రవరి 17 (జర్నలిస్ట్ వార్త):**
భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విశాఖపట్నం చేరుకున్నారు. నగరంలోని ఐఎన్ఎస్ డేగా నౌకాదళ విమానాశ్రయానికి ప్రత్యేక విమానంలో వచ్చిన ఆమెకు రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి సాదరంగా స్వాగతం పలికారు. ఎంపీ శ్రీభరత్, మేయర్ పీలా శ్రీనివాస్,

**మిగతాది 2లో..**

## ముమ్మాటికీ కెసిఆర్ మాత్రమే

# తెలంగాణ జాతిపిత



**తెలంగాణ భవన్‌లోకెసిఆర్ జన్మదిన వేడుకలు**

**72 కిలోల కేక్ కట్ చేసిన పార్టీ నేతలు**

**తెలంగాణ ఉద్యమ నేపథ్య పాటలు, డాక్యుమెంటరీ విడుదల**

**కెసిఆర్ మళ్లీ సిఎం అవుతారన్న మాజీమంత్రి తలసాని**

**ముమ్మాటికీ కెసిఆర్ మాత్రమే తెలంగాణ జాతిపిత అన్న కెటిఆర్**

హైదరాబాద్, **ఫిబ్రవరి 17 (జర్నలిస్ట్ వార్త):**
బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు మంగళవారం తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. మాజీమంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ , యువ నాయకులు తలసాని సాయి కిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు అతిథులుగా

**మిగతాది 2లో..**

# మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకు సీఎం కప్

**తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి సాంకేతిక హంగులు**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**



హైదరాబాద్,**ఫిబ్రవరి 17 (జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి ప్రోత్సాహం ఇచ్చే లక్ష్యంతో నిర్వహిస్తున్న రెండో విడత సీఎం కప్ 2025 -26 కు సాంకేతిక హంగులు సమకూర్చి క్రీడాకారులకు ఇష్టమైన సమాచార వ్యవస్థ ఏర్పాటు చేయడం సంతోషకరమని తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్లో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండో విడత సిఎం కప్ ఆప్‌ను రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి

**మిగతాది 2లో..**

# గత ప్రభుత్వం తెచ్చిన ఆ జీవో పిల్లలను స్కూళ్లకు దూరం చేసింది : నారా లోకేశ్



అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక



# విశాఖకు రాష్ట్రపతి

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నతాధికారులు కూడా రాష్ట్రపతిని ఆహ్వానించిన వారిలో ఉన్నారు.

మంగళవారం (ఫిబ్రవరి 18) విశాఖ తీరంలో జరగనున్న ప్రతిష్ఠాత్మక 'అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్ష–2026'కు రాష్ట్రపతి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. భారత సాయుధ దళాల సుప్రీం కమాండర్‌గా ఆమె ఈ సమీక్షను పర్యవేక్షిస్తారు. ఈ కార్యక్రమంలో భారత నౌకాదళంతో పాటు పలు విదేశీ యుద్ధనౌకలు కూడా పాల్గొంటాయి.ఈ పర్యటనలో భాగంగా, ఫిబ్రవరి 19న జరిగే 'మిలన్ అంతర్జాతీయ సిటీ పరేడ్', 20న నిర్వహించే 'కాన్‌క్లేవ్ ఆఫ్ చీఫ్స్' కార్యక్రమాల్లో కూడా రాష్ట్రపతి పాల్గొంటారు. ఆమె పర్యటన నేపథ్యంలో విశాఖ నగరంలో పోలీసులు, నౌకాదళ అధికారులు పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ అంతర్జాతీయ ఈవెంట్, భారత నౌకాదళ శక్తిసామర్థ్యాలను ప్రదర్శించడంతో పాటు, మిత్రదేశాలతో సంబంధాలను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.

# 19న ఢిల్లీకి సిఎం రేవంత్


(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ అగ్ర నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ , కేసీ వేణుగోపాల్‌తో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. రాష్ట్రంలో పాలన మొదలై రెండేళ్లు దాటిన క్రమంలో, క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితిపై నివేదిక ఇవ్వనున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఈ భేటీ తర్వాత తెలంగాణ క్యాబినెట్‌లో మార్పులు లేదా చేర్పులు ఉండొచ్చనే ఊహాగానాలు కూడా రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి.

ఖాళీల భర్తీతో పాటు పలువురి మంత్రి పదవుల్లో మార్పులు చేర్పులు చోటుచేసుకునే వీలుందని అంటున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలవుతున్న సంక్షేమ పథకాలు, ముఖ్యంగా గ్యారెంటీల అమలు తీరుపై అధిష్టానం సమీక్షించనుంది. అలాగే ఇటీవల వరుస ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాలపైనా కాంగ్రెస్ అగ్రనాయకత్వం సంతృప్తితో ఉంది. ప్రభుత్వ పనితీరుతో పాటు పార్టీ నిర్మాణం, సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేయడం , పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీపై అధిష్టానం దిశానిర్దేశర చేయనుంది. అలాగే విపక్షాల విమర్శలను సమర్థవంతంగా తిప్పికొట్టడం , భవిష్యత్తు ఎన్నికల వ్యూహాల గురించి రాహుల్ గాంధీ స్వయంగా నాయకులకు సూచనలు చేసే అవకాశం ఉంది. కాంగ్రెస్ అధిష్టానం ప్రస్తుతం వివిధ రాష్ట్రాల నాయకులతో వరుస సమావేశాలు నిర్వహిస్తోంది. అందులో భాగంగానే 19వ తేదీ ఉదయం తెలంగాణ నేతలతో సమావేశమై, అదే రోజు సాయంత్రం మహారాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వంతో భేటీ కానుంది. రాష్ట్రంలో పార్టీ స్థితిగతులను మెరుగుపరచడంతో పాటు, ప్రభుత్వం , పార్టీ మధ్య సమన్వయాన్ని పెంచడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోంది.

# కృత్రిమ మేధ కళ్లద్దాలు

## ఐఎ అద్దాలతో దర్శనమిచ్చిన ప్రధాని మోడీ



ముంబై, ఫిబ్రవరి 17 (జర్నలిస్ట్ వార్త):

భారత్ ఆతిథ్యమిస్తున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పో–2026, సమిట్ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ సదస్సు జరుగుతోన్న వేళ మన స్టార్టప్ 'సర్వం ఏఐ' చేసిన ప్రకటన వార్తల్లో నిలిచింది. త్వరలో ఏఐ స్మార్ట్ గ్లాసెస్ తీసుకువస్తామని వెల్లడించింది. ఆ అద్దాలు ధరించిన ప్రధాని మోదీ ఫొటో ఇప్పుడు నెట్టింట్లో వైరల్‌గా మారింది. కాగా...కృత్రిమ మేధ రంగంపై విస్తృతంగా చర్చించేందుకు, అత్యాధునిక ఆవిష్కరణలపై అవగాహన కల్పించే లక్ష్యంతో భారత్‌లో ఏఐ సమిట్ జరుగుతోంది. ఏఐ ప్రయాణంలో భారత్ ముందు వరుసలో నిలిచిందని, దాని పురోగతి.. లక్ష్యం, బాధ్యతలను ప్రతిబింబిస్తుందని ఇప్పటికే మోదీ పేర్కొన్న సంగతి తెలిసిందే. బెంగళూరు కేంద్రంగా 2023లో వివేక్ రాఘవన్, ప్రత్యూష్ కుమార్ ఈ సర్వం ఏఐని స్థాపించారు. గ్లాసెస్ గురించి ప్రత్యూష్ ఒక వీడియోను షేర్ చేశారు. ఆ గ్లాసెస్‌కు 'సర్వం కేజ్' అని పేరుపెట్టారు. ఆ తర్వాత మోదీ ఆ అద్దాలను ధరించిన ఫొటోను షేర్ చేశారు. 'వాటిని ధరించిన మొదటి వ్యక్తి ఎవరో తెలుసా..? ప్రధానమంత్రి' అని ప్రత్యూష్ తన పోస్టులో రాసుకొచ్చారు. అది ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో దిగిన చిత్రంగా తెలుస్తోంది. సర్వం కేజ్ కళ్లద్దాలను భారత్‌లోనే అభివృద్ధి చేశామని కుమార్ వెల్లడించారు. ఇది తొలి స్వదేశీ ఏఐ హార్డ్‌వేర్ అని పేర్కొన్నారు. 'ఇది యూజర్ రియల్ వరల్డ్‌లో చూసేవాటిని గమనిస్తుంది.. అర్థం చేసుకుంటుంది.. ప్రతిస్పందిస్తుంది.. క్యాప్చర్ చేస్తుంది' అని వాటి పనితీరు గురించి వివరించారు. త్వరలో వాటికి చాట్ ఫీచర్‌ను కూడా తీసువస్తామని చెప్పారు. ఏఐ గ్లాసెస్‌ను తమ అవసరాలకు అనుగుణంగా కస్టమైజ్ చేసుకోవచ్చు. మేలో ఈ ప్రొడక్ట్ మార్కెట్‌లోకి రానుంది.ప్రపంచవ్యాప్తంగా ఈ స్మార్ట్ గ్లాసెస్ పై ఆసక్తి పెరుగుతోంది. మెటా ఇప్పటికే 'రేబ్యాన్ మెటా' పేరిట గ్లాసెస్‌ను లాంచ్ చేసింది. 2025లో 7మిలియన్ల గ్లాసెస్‌ను విక్రయించింది. త్వరలో యాపిల్ సంస్థ కూడా ఈ తరహా గ్లాసెస్‌ను తీసుకురానుంది. భారత వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఏఐ నమూనాలపై పనిచేస్తోన్న సంస్థల్లో సర్వం కూడా ఒకటి. ఈ సంస్థ ఇప్పటికే సర్వం అక్షర్ , సర్వం స్టూడియో సారస్ వీ3 ని తీసుకువచ్చింది.

# మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకు సీఎం కప్

(మొదటి పేజీ తరువాయి)

వాకిటి శ్రీహరి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ఎండి డాక్టర్ సోని బాలాదేవి లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ క్రీడా రంగానికి పెద్ద పీట వేసే లక్ష్యంతో మట్టిలో మాణిక్యాలను గుర్తించే విధంగా తెలంగాణ క్రీడా శాఖ సీఎం కప్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. యువకులు, విద్యార్థులు వ్యసనాల బారిన పడకుండా మైదానాలకు తరలి రావాలన్న ప్రభుత్వ లక్ష్యం మేరకు నిర్వహిస్తున్న ఈ పోటీల్లో దాదాపు నాలుగున్నర లక్షల మంది క్రీడాకారులు గ్రామీణ మండల అసెంబ్లీ జిల్లా స్థాయిలో పాల్గొని అందులోంచి 22,000 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం హర్షణీయమని అన్నారు.క్రీడాకారులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలియజేసే విధంగా సీఎం కప్ గేమ్స్ పేరిట నీలమణి యాప్ ద్వారా ఏఐ కాల్ సెంటర్ ద్వారా 24 గంటల సమాచారాన్ని క్రీడాకారులకు అందుబాటులో ఉంచడం అభినందనీయమని అన్నారు. 44 క్రీడాంశాలు 12 జిల్లాల వ్యాప్తంగా జరుగుతున్న ఈ పోటీలు విజయవంతం కావాలని ఈ క్రీడలనుంచి మంచి ఛాంపియన్లు వృద్ధిలోకి రావాలని ఆయన అభిలాషించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు పలువురు పాల్గొన్నారు.

# క్యూర్ పరిధిలోఇందిరమ్మ ఇండ్లు

## హౌసింగ్ పాలసీపై అధికారులతో మంత్రుల సమీక్ష

హైదరాబాద్,ఫిబ్రవరి 17 (జర్నలిస్ట్ వార్త): హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల క్యూర్ (కోర్ అర్బన్ రీజియన్ ఎకానమి)పరిధి లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఇందుకు సంబంధించి వచ్చే మార్చి చివరినాటికి లబ్దిదారుల ఎంపిక పక్రియను పూర్తి చేస్తామని ప్రకటించారు. మురికివాడల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థలాల సేకరణ, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పూర్తి, పూర్తయిన ఇండ్ల కేటాయింపు తదితర అంశాలపై మంగళవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు డి. శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ తో కలిసి సమీక్షించారు. ఈ సమావేశంలో హౌసింగ్ కార్యదర్శి విపి గౌతమ్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, మూడు మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు పాల్గొన్నారు. పట్టణాల్లోని మురికివాడల్లో జీవనం కొనసాగిస్తున్న పేదలు అక్కడే ఉండడానికి ఇష్టపడు తున్నారని ముఖ్యంగా హైదరాబాద్ నగరానికి దూరంగా ఇండ్లు నిర్మించి ఇస్తే తమ జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశంతో ఇండ్లు తీసుకోవడానికి ఆసక్తి చూపడం లేదని హైదరాబాద్‌కు దూరంగా గతంలో 42వేల ఇండ్లను నిర్మించగా అందులో సగం మంది మాత్రమే అక్కడ నివసిస్తున్నారని ఇటీవల నిర్వహించిన క్షేత్రస్థాయి సర్వేలో తేలిందని సమావేశంలో అధికారులు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు

# గ్లోబల్ మ్యానుఫాక్చరింగ్ కేంద్రంగా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

దావోస్‌లో మా కొత్త లైఫ్ సైన్సెస్ పాలసీని ప్రకటించాం.. జీనోమ్ వ్యాలీని విస్తరించాం.. ప్రపంచ స్థాయి పరిశోధన, ఆవిష్కరణలకు 'వన్–బయో'ను ప్రారంభించాం.. గ్రీన్ ఫార్మా సిటీని వేగవంతం చేసాం? అనేక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లను ఆహ్వానించామని తెలిపారు. ఇది సాధారణ అభివృద్ధి కాదు.. ఇది దృఢమైన దృష్టి ఫలితమని వెల్లడించారు. దానికి ప్రత్యక్ష సాక్ష్యం బయోఏషియా 2026 అని సీఎం తెలిపారు. ఈ సభను చూస్తుంటే నేను గర్వంగా చెప్పగలను.. బయోఏషియా తన పేరును దాటి, బయో–వరల్డ్‌గా మారుతోందని సీఎం రేవంత్ తెలిపారు. ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా ఉన్న 500 ప్రముఖ సంస్థలకు చెందిన 4,000 మందికి పైగా ప్రతినిధులు ఇక్కడ హాజరయ్యారు.. ఫార్మా, బయోసైన్సెస్, బయోటెక్, బల్క్ డ్రగ్స్, వ్యాక్సిన్లు, ఆరోగ్య రంగాల్లో ప్రముఖులు, బిజినెస్ లీడర్స్ మనతో ఉన్నారని తెలిపారు. సైన్స్, ఎఐ బయోటెక్ వంటి రంగాల్లో ప్రముఖులను కలిసినప్పుడు అసాధారణమైన ఫలితాలు వస్తాయన్నారు. హైదరాబాద్‌లో జరుగుతున్న బయోఏషియా సదస్సు దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం లాంటి అంతర్జాతీయ గుర్తింపు పొందుతుందన్న నమ్మకం నాకు ఉందని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. తెలంగాణతో పాటు ముఖ్యంగా జీవవిజ్ఞాన రంగంపై మా దృష్టిని మీతో



పంచుకుంటాను. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడం మా లక్ష్యమన్నారు. ప్రస్తుత జీవ విజ్ఞాన ధోరణులను చూస్తే పరిశోధన సంస్థలు, కార్పొరేట్లు, స్టార్టప్‌లు, చిన్న మధ్య తరహా సంస్థలు, ప్రభుత్వం మధ్య బలమైన భాగస్వామ్యం అవసరమని తెలిపారు. మీరు విశ్వసనీయమైన, స్థిరమైన, భవిష్యత్తు కోసం మంచి వాతావరణాన్ని కోరుకుంటున్నారు. తెలంగాణ అలాంటి వాతవరణాన్ని కల్పిస్తుంది. దీనికి సమాధానం హైదరాబాదేనని అన్నారు. బల్క్ డ్రగ్స్ నుండి బయాలజిక్స్ వరకు, తయారీ నుండి ఆవిష్కరణ వరకు, భారతదేశం నుండి ప్రపంచ స్థాయి వరకు తెలంగాణ ముందుకు సాగుతోందన్నారు. మేము కేవలం భారతదేశంలోనే పోటీ పడటం లేదు, ప్రపంచంలోని అగ్రగామి క్లస్టర్లతో పోటీ పడుతున్నామని తెలిపారు. హైదరాబాద్ ఇప్పటికే గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లకు ప్రాధాన్య గమ్యస్థానంగా మారిందన్నారు. ఇప్పుడు మనం కలిసి దీన్ని సమగ్ర జీవవిజ్ఞాన రంగానికి ప్రపంచ కేంద్రంగా తీర్చిదిద్దుదామని చెప్పారు.ఇక్కడ పెట్టుబడులు పెట్టండి,మీ ఉఅలను స్థాపించండి, ఆవిష్కరణ కేంద్రాలను నిర్మించండని కోరారు. మాలిక్యూల్స్ , ఔషధాలను డిజైన్ చేయండి , క్లినికల్ అనలిటిక్స్‌ను నడపండి, ఎఐ ఎ÷–లాట్‌ఫారమ్‌లను అభివృద్ధి చేయండి, డిజిటల్ తయారీని ముందుకు తీసుకెళ్లండని వెల్లడించారు. మా ప్రభుత్వం, అధికారులు, శాస్త్రవేత్తలు, నైపుణ్యంతో కూడిన యువత మీ విజయానికి భాగస్వాములుగా ఉంటారని సీఎం రేవంత్ తెలిపారు. మనమంతా కలిసి పనిచేస్తే హైదరాబాద్ ప్రపంచ వ్యాక్సిన్ రాజధానిగా ఉన్న స్థితి నుండి ప్రపంచ జీవవిజ్ఞాన రాజధానిగా ఎదుగుతుందని తెలిపారు. ప్రపంచానికి తెలంగాణ సిద్ధంగా ఉంది. తెలంగాణ అంటే వ్యాపారం.. తెలంగాణ ఎదుగుతోంది.. ఈ ఎదుగుదలలో మీరు భాగస్వాములుకండి.. అని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు.

# ముమ్మాటికీ కెసిఆర్ మాత్రమే తెలంగాణ జాతిపిత

(మొదటి పేజీ తరువాయి)

హాజరయ్యారు.కేసీఆర్ 72 వ జన్మదినాన్ని పురస్కరించుకుని 72 కిలోల భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, తెలంగాణ ఉద్యమం నేపథ్యంతో రూపొందించిన పాటలు, డాక్యుమెంటరీని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తన ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప వ్యక్తి గా కేసీఆర్‌చరిత్రలో నిలిచిపోతారని అన్నారు.పదేళ్ల పాలనలో దేశం అబ్బురపడే విధంగా అనేక పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ దక్కుతుందని పేర్కొన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, అధికారంలో ఉన్నామని దౌర్జన్యాలు చేస్తామంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలకు గతంలో ఏ ముఖ్యమంత్రి ప్రచారం చేయలేదని, కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రచారం నిర్వహించిన, దౌర్జన్యాలు, బెదిరింపులకు పాల్పడిన చెప్పుకోదగ్గ ఫలితాలు కాంగ్రెస్ పార్టీ సాధించలేదని విమర్శించారు. మూడేళ్ళ తర్వాత వచ్చేది తమ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, సుధీర్ రెడ్డి, తెలంగాణ భవన్ ఇంచార్జి రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఉద్యమ కారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏ జాతి నీది? ఏ జాతికి జాతిపిత అని అడిగిన సన్నాసికి ఇవన్నీ చెప్తా ఉన్నా. తెలంగాణలో రెండే జాతులు ఉన్నాయి. ఒకటి తెలంగాణ వాదుల జాతి, రెండవది తెలంగాణ ద్రోహుల జాతి. మాది ఫైటెర్ల జాతి, మీది ట్రెయిటర్ల (ద్రోహుల) జాతి. మాది కేసీఆర్ లాంటి ÷టైర్ల జాతి, నీది మరి ట్రెయిటర్ల జాతి'గుర్తుపెట్టుకో.. కేసీఆర్ ఎన్నడూ చెప్పుకోలేదు నేను జాతిపితనని. ప్రజలు పిలుచుకున్నారు. ఎవరైతే స్వాతంత్య్రం తెచ్చిండో తమ జాతికి, ఆయనను జాతిపితగా ప్రజలు పిలుచుకుంటున్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. పెద్దమనిషి, మా తెలంగాణకు బాపు లాంటి పెద్దమనిషి కాబట్టే ఇవాళ మేము గర్వంగా చెప్తున్నాం సర్వసాధారణంగా ఏ తండ్రి అయినా ఆ కొడుకుకు, ఆ పిల్లలకు హీరోగా ఉంటారు. కానీ నా తండ్రి ఇవాళ తెలంగాణకు హీరో, అది తెలంగాణ జాతికి మొత్తానికి హీరో. ఇది వాస్తవం. కొంతమంది మాట్లాడుతున్నారు ఆనవాళ్లు చెరిపేస్తామని. కేసీఆర్ జన్మదిన సందర్భంగా నేను చెప్తా ఉన్నా తెలంగాణనే కేసీఆర్ ఆనవాళ్లు కదా..! తెలంగాణ రాష్ట్రమే కేసీఆర్ ఆనవాళ్లు కదా..! దాన్ని ఎట్లా చెరిపేస్తావురా సన్నాసి..? నువ్వు మమ్మల్ని ఎన్ని తిట్టినా, ఎన్ని బూతులు మాట్లాడినా ఒకటి మాత్రం వాస్తవం.. ఆయన ఒక శిఖరం, నువ్వు ఒక శునకం. నీ స్థాయి గదే, నీ బతుకు గదే. అందుకే నీకంటే ఇవాళ తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డకు తెలుసనన్నారు.

# నాలుగు వారాల్లో లొంగిపోండి

## ప్రత్యూష మృతి కేసులో నిందితుడు సిద్ధార్థ రెడ్డికి సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ: ఫిబ్రవరి 17 (జర్నలిస్ట్ వార్త):

తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమతో పాటు దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన సినీ నటి ప్రత్యూష మృతి కేసులో దాదాపు 24 ఏళ్ల తరువాత తుది తీర్పు వెలువడింది. ఈ కేసులో నిందితుడుగా ఉన్న సిద్ధార్థ రెడ్డి నాలుగు వారాల్లో పోలీసుల ముందు లొంగిపోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ కేసులో రాష్ట్ర హైకోర్టు (ఉమ్మడి ఏపి హైకోర్టు) విధించిన రెండేళ్ల జైలు శిక్షను సమర్థించింది. ప్రత్యూష మరణానికి సంబంధించి చార్జ్ షీట్ లో పొందుపరిచిన మొత్తం 12 అంశాలను పరిగణలోకి తీసుకొని తీర్పును వెలువరించింది. ఈ కేసులో హైకోర్టు విధించిన శిక్షను సవాల్ చేస్తూ 2012 జనవరిలో సిద్ధార్థ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అలాగే ప్రత్యూష పై అత్యాచారం చేసి చంపారని ఆమె తల్లి సరోజినీ దేవి సుప్రీంకోర్టులో పిటిషన్ వేసారు. అప్పటి నుంచి 14 ఏళ్లగా ఈ కేసులో 17 పర్యాయాలు సుప్రీంకోర్టు ధర్మాసనం వాదనలు వింది. చివరగా గతేడాది నవంబర్ లో 19న ఇరు వైపు సుదీర్ఘ వాదనల అనంతరం విచారణను రిజర్వ్ చేసింది. మంగళవారం జస్టిస్ రాజేశ్ బిందాల్, జస్టిస్ మన్మోహన్‌ల ద్విసభ్య ధర్మాసనం తీర్పును వెలువరించింది.

ఇరువైపు వాదనల అనంతరం 12 అంశాలను పరిగణలోకి తీసుకొని నిందితుడు సిద్ధార్థ రెడ్డికి హైకోర్టు విధించిన రెండేండ్ల జైలు శిక్షను సమర్థిస్తున్నట్లు వెల్లడించింది. 'గొంతు కోసి చంపడం వల్ల హత్య జరిగిందని ఆరోపణ తోసిపుచ్చుతున్నాం. కంటి, వైద్య ఆధారాలు విష ప్రయోగం వల్ల మరణాన్ని రుజువు చేస్తున్నాయి. ప్రత్యూష తల్లి ఆరోపించినట్టు నిందితుడిపై అత్యాచార నేరం నిర్ధారణ కాలేదు. అయితేడ సిద్ధార్థ న్యూరాన్ టోన్ కొనుగోలు చేశారని తేలింది. తద్వారా ఆత్మహత్యకు తను ప్రేరేపించడం నిరూపితమైంది.' అని ధర్మాసనం తీర్పులో కాపీలోని ముఖ్య అంశాలను చదివి వినిపించింది. మరోవైపు డాక్టర్ మునిస్వామి అనైతిక పోర్ట్ మార్టం రిపోర్ట్ ను అందించారని ఆగ్రహం వ్యక్తం చేసింది. తద్వారా ఈ రిపోర్ట్ ముందస్తు, ఉద్దేశపూర్వకంగా ప్రచురించడం వల్ల కలిగే పరిణామాలపై కోర్టు మందలించింది. 'ఇద్దరు కలిసి చేసుకున్న ఆత్మహత్య ఒప్పందంలో జీవించి ఉన్న భాగస్వామి చట్టపరంగా దోషి. ఈ కారణాల వల్ల ఈ కేసును కొట్టి వేస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ కేసులో అప్పీల్‌దారు అయిన సిద్ధార్థ రెడ్డి నాలుగు వారాల్లో లొంగిపోవాలని ఆదేశిస్తున్నట్లు వెల్లడించారు.

### 2002 ఫిబ్రవరిలో ప్రత్యూష, సిద్ధార్థ రెడ్డి కలిసి ఆత్మహత్య యత్నం

ఇంటర్మీడియట్ చదివుతుండగానే సిద్ధార్థ రెడ్డితో ప్రత్యూష ప్రేమలో పడింది. ఆమె నటిగా మంచి అవకాశాలు అందుకుంటున్న సందర్భంలో ఇద్దరి మధ్య విభేదాలు మొదలయ్యాయి. దీంతో ఇద్దరు కలిసి మరణించాలని డిసైడ్ అయి, ఫిబ్రవరి 23, సాయంత్రం కూల్ డ్రింక్ లో విషం కలుపుకొని తాగారు. ప్రత్యూష మరునాడు చనిపోగా.. సిద్ధార్థ బతికాడు. దాదాపు 15 రోజుల పాటు హస్పిటల్ నుంచి సిద్ధార్థ మార్చి 9న డిశ్చార్జ్ అయ్యాడు. అయితే ప్రత్యూష ఆత్మహత్యకు సిద్ధార్థనే పురికొల్పాడని సీబీఐ రిపోర్ట్ ఇచ్చింది. ఈ రిపోర్ట్ ఆధారంగా సిద్ధార్థపై 306 (ఆత్మహత్యకు పురికొల్పడం), 309 (ఆత్మహత్యకు యత్నించడం) సెక్షన్ల కింద ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. ఈ కేసులో తొలత 2004 లో హైదరాబాద్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి సిద్ధార్థ కు ఐదేళ్ల కారాగారశిక్ష విధించారు. అలాగే రూ.5 వేల జరిమానా విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ తీర్పును హైకోర్టులో సవాల్ చేశాడు. ఈ పిటిషన్ పై విచారణ జరిపిన హైకోర్టు శిక్ష కాలాన్ని రెండేండ్లకు తగ్గిస్తూ సిద్ధార్థకు డిసెంబర్ 28, 2011 లో ఉపశమనం కల్పించింది. అయినప్పటికీ ఈ కేసులో బెయిల్ కోరుతూడ 2012లో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అలాగే ప్రత్యూష తల్లి సరోజినీ దేవి హత్య కారణంగానే మృతి చెందారని ఆరోపిస్తూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ రెండు పిటిషన్లపై తాజాగా సుప్రీంకోర్టు తుది తీర్పు వెలువరించింది. హైకోర్టు విధించిన రెండేళ్ల జైలు శిక్ష సబబే అని వ్యాఖ్యానిస్తూ ఈ రెండు పిటిషన్లను ధర్మాసనం తోసిపుచ్చింది.

# గత ప్రభుత్వం తెచ్చిన ఆ జీవో పిల్లలను స్కూళ్లకు దూరం చేసింది: నారా లోకేశ్

అమరావతిఫిబ్రవరి 17 (జర్నలిస్ట్ వార్త):

గత ప్రభుత్వం 2019–24 సమయంలో జీవో 117 తీసుకురావడంతో పేద పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని, ఈ క్రమంలో ఎన్నికల సమయంలో తాము ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ప్రజాప్రభుత్వం వచ్చాక ఆ జీవోను రద్దు చేశామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ, గత ప్రభుత్వం నాడు–నేడు కార్యక్రమం చేపట్టిన తర్వాత కూడా 233 పాఠశాలలు మూసివేసే పరిస్థితి ఏర్పడిందని అన్నారు.

అంతేకాకుండా పాఠశాల విద్యాభివృద్ధిలో వన్ క్లాస్ – వన్ టీచర్ విధానం చాలా కీలకమైందని, గతంలో 3 శాతం పాఠశాలల్లో మాత్రమే వన్ క్లాస్ – వన్ టీచర్ ఉంటే, ఇప్పుడు 33 శాతానికి పెంచామని అన్నారు. దీనిద్వారా పిల్లలకు మెరుగైన విద్య అందడంతో పరీక్షల్లో మెరుగైన ఫలితాలు వస్తాయని అన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు సంబంధించి ప్రధానంగా 5 అంశాలను పరిగణనలోకి తీసుకున్నామని అన్నారు.



ప్రధానంగా లీక్ ప్రూఫ్ బిల్డింగ్, పెయింట్స్, బెంచీలు, టాయ్‌లెట్స్, తాగునీరు అందించాలని నిర్ణయించామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు రేటింగ్ ఇచ్చామని, ఏపీలో 5 స్టార్ రేటింగ్ ఉన్నవి లేవని వెల్లడించారు. 40 శాతం 1, 2లో స్టార్‌లో ఉన్నాయని, అన్ని ప్రభుత్వ పాఠశాలలకు 3, 4 స్టార్ రేటింగ్ కు తేవాలన్నదే ప్రజాప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. పెండింగ్ వర్క్స్ పూర్తిచేయాల్సిన బాధ్యత తమపై ఉందని అన్నారు. ఎక్కడ తరగతి గదుల అవసరం ఉందో అక్కడ యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని నిర్ణయించామని అన్నారు. ఎస్ఎంసీ ఎకౌంట్ లో రూ.200 కోట్ల నిధులు ఉన్నాయని, బడ్జెట్ లో రూ.800 కోట్లు అదనంగా కేటాయించారని అన్నారు. ఈ రెండు కలిపి వచ్చే ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక మౌలిక సదుపాయాలకు రూ.వెయ్యి కోట్లు ఖర్చుచేసే అవకాశం ఉందని అన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఒక పద్ధతి ప్రకారం 5 స్టార్ రేటింగ్ తెచ్చే బాధ్యత ప్రజాప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. 2014–19 నడుమ చేసిన పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపునకు చర్యలు చేపడతామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

అంతకుముందు ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ, గత ప్రభుత్వం పాఠశాలల విషయంలో అస్తవ్యస్థ విధానాలు అవలంభించిందని అన్నారు. నాడు– నేడు పేరుతో పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు. వాటి కారణంగా నేటికి కూడా అనేక చోట్ల అసంపూర్తి నిర్మాణాలు, మరుగుదొడ్ల నిర్మాణం పూర్తికాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలలో నూతన విద్యావిధానానికి శ్రీకారం చుట్టి, పెద్దఎత్తున ఉపాధ్యాయ పోస్టుల నియామకం చేపట్టినట్లు తెలిపారు.

# విద్యార్థులు పరీక్షలపై ఆందోళన చెందవద్దు






## డిసిఇబి సెక్రటరీ గారే కృష్ణమూర్తి

**రాయపర్తి/ఫిబ్రవరి 17 (జర్నలిస్ట్ వార్త):** మండలంలోని ఊకల్, సన్నూరు గ్రామాల్లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను డిసిఇబి సెక్రటరీ గారే కృష్ణమూర్తి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో జరుగుతున్న ప్రీఫైనల్ పరీక్షల నిర్వహణ విధానాన్ని పరిశీలించి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు.

విద్యార్థులు పరీక్షలపై ఎలాంటి ఆందోళన చెందవద్దని ఆయన సూచించారు. ప్రీఫైనల్ పరీక్షలు రాబోయే ప్రభుత్వ పబ్లిక్ పరీక్షలకు సన్నాహకంగా ఉపయోగపడతాయని తెలిపారు. ఈ పరీక్షలను ఒక సాధనంగా భావించి, తమ బలహీనతలను గుర్తించి మరింత శ్రద్ధగా చదవాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా సమాధానాలు రాయాలని, సమయపాలన పాటించాలని, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కష్టపడి చదివి వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వి. శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, అజ్మీర ఉమాదేవి, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మాజి సిఎం కె. చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన భారత రాష్ట్ర సమితి నాయకులు

**రాయపర్తి/ఫిబ్రవరి 17 (జర్నలిస్ట్ వార్త):** భారత రాష్ట్ర సమితి పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను రాయపర్తి మండలంలో పార్టీ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహభరిత వాతావరణంలో వేడుకలు జరిపారు.



ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్‌లు ఇతర నాయకులతో కలిసి కేక్ కట్ చేసి కేసీఆర్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాధనలో కేసీఆర్ చేసిన కృషిని వారు స్మరించుకున్నారు. రాష్ట్ర అభివృద్ధికి ఆయన చూపిన దూరదృష్టి, సంక్షేమ పథకాల అమలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, లేతాకుల రంగా రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, గజవెల్లి ప్రసాద్, ఎండీ అక్బర్, చిట్యాల వెంకన్న, బైరు యాకయ్య, దోకుడు దేవేందర్, చందు నాయక్, వీర్ నాయక్, శ్రీనివాస్, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, కత్తి సోమన్న, చందు లక్ష్మన్, ల్యాదేళ్ల ప్రశాంత్, ఎండీ యకూబ్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం నాయకులు సేవా కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. పార్టీ శ్రేణులు కేసీఆర్ నాయకత్వం పట్ల తమ విశ్వాసాన్ని మరోసారి వ్యక్తం చేశారు.

# ఉపాధి హామీ పనులు పరిశీలించిన అధికారులు

**తల్లాడ/ఫిబ్రవరి 17 (జర్నలిస్ట్ వార్త):** మండల పరిధిలోని బాలపేట గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను అధికారులు మంగళవారం పరిశీలించారు. డి.ఆర్.డి.ఏ అధికారి కొండపల్లి శ్రీరామ్, గ్రామ ప్రథమ పౌరురాలు సుధారాణి అధ్యక్షతన పర్యవేక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల పురోగతిని సమీక్షించి, పనుల నాణ్యతపై అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనుల్లో పాల్గొనాలంటే తప్పనిసరిగా జాబ్ కార్డు కలిగి ఉండాలని




తెలిపారు. అర్హత కలిగిన వారు వెంటనే గ్రామ సెక్రెటరీని సంప్రదించి గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి జాబ్ కార్డులు పొందాలని సూచించారు. తదనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో పథకం అమలు విధానం, లబ్ధిదారులకు కలిగే ప్రయోజనాలపై అధికారులు విపులంగా అవగాహన కల్పించారు. ఈ పథకం ద్వారా రహదారుల ఇరువైపుల మొక్కల నాటకం, వాటి సంరక్షణ, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, కాలువల శుభ్రత వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవచ్చని వివరించారు. గ్రామాలను పచ్చదనం, పరిశుభ్రతతో అభివృద్ధి పథంలో నడిపించడమే ఈ పథకం ముఖ్య లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఏపీఓ కోటయ్య, సెక్రెటరీ ఉషారాణి, ఉప సర్పంచ్ శనక్కాయల సత్యనారాయణ, నున్నపెద్ద తిరుమలరావు, తాళ్ల వెంకటేశ్వర్లు, టెక్నికల్ ఆఫీసర్ నజీర్, ఫీల్డ్ ఆఫీసర్ అగస్టీన్ తదితరులు పాల్గొన్నారు.

తెలీట్లేదు ఏం మారిందో  
పొడిచే పొద్దు  
అస్తమించే సూరీడు  
వుంటున్న ఇల్లు  
చేస్తున్న జాబు  
ఏదీ మారలేదు.  
ఆ నింగి  
ఈ నేల  
ఎక్కడివక్కడే వున్నాయి.  
బస్సులు, రైళ్ళు  
రాకెట్స్, శాటిలైట్స్  
ఎప్పటిలానే  
వేటికవే పరుగెడుతున్నాయి  
తెలీట్లేదు  
అసలు ఏం మారిందో!  
కానీఏదో మారినట్టు,  
ఉన్నట్టుండి ఏదో మాయమైనట్టు,  
నాలో అంతా  
ఏదో ఖాళీతనం.



దియా  
విఘ్నేష్

## బయ్యారం స్మశాన వాటికకు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే 10 లక్షల నిధులు మంజూరు.

### పనులు ప్రారంభం -సొసైటీ మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి.



**బయ్యారం/ఫిబ్రవరి 17(జర్నలిస్ట్ వార్త);** బయ్యారం మండల కేంద్రంలోని హిందూ స్మశాన వాటిక అభివృద్ధి పనులకు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య 10 లక్షల నిధులు వెచ్చించినట్లు బయ్యారం సొసైటీ మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి మంగళవారం పనుల ప్రారంభోత్సవం గావించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్మశాన వాటికకు వచ్చే దారి సిసి రోడ్డు నిర్మాణం అంత్యక్రియలు అనంతరం హిందూ ధార్మికత ప్రకారం పూజా కార్యక్రమాలకు ప్లాట్ఫామ్ , స్మశాన వాటికలో బోర్ బావికి



విద్యుత్ మోటర్ , సోలార్ దీపాలు పనులు చేయనున్నట్లు తెలిపారు. బయ్యారం మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి పరిచేందుకు శాసనసభ్యులు కోరం కనకయ్య అధిక నిధులు వెచ్చించి అభివృద్ధి బాటలు వేస్తారని తెలిపారు. కొంతమంది కావాలని ఎమ్మెల్యే పై దుష్ప్రచారం చేస్తున్నారని, అలాంటి వారికి మండల అభివృద్ధి తోనే సమాధానం చెబుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, నాయకులు సూరం సుధాకర్ రెడ్డి, చెరుకుపల్లి నరసయ్య,తిరుమల సుధాకర్ రెడ్డి ఎర్రసంగి వీర వెంకయ్య, పగడాల శ్రీనివాస్ ,సుమన్,బరిగెల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**తల్లాడ/ ఫిబ్రవరి 17 (జర్నలిస్ట్ వార్త);** తెలంగాణ రాష్ట్ర సాధకుడు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను తల్లాడ మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ ఆధ్వర్యంలో తల్లాడ రింగ్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, మండల పార్టీ కార్యదర్శి దుగ్గిదేవర వెంకట్ లాల్ మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో పదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశంలో ముందువరుసలో నిలిచిందన్నారు. వ్యవసాయ రంగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దడమే కాకుండా రైతుబంధు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్ వంటి సంక్షేమ పథకాల ద్వారా రైతులు, మహిళలు, పేదలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. మళ్లీ ప్రజల ఆశీస్సులతో కేసీఆర్ ప్రభుత్వమే రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరావు, ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, జోనల్ చైర్మన్లు బద్దం కోటరెడ్డి, కేతినేని చలపతిరావు, వైరా మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, బీసీ సెల్ మాజీ అధ్యక్షులు కోడూరు వీరకృష్ణ, పార్టీ యువ అధ్యక్షుడు ఎస్.ఎస్. రెడ్డి, టౌన్ ఉపాధ్యక్షుడు సంఘసాని శ్రీను, సోషల్ మీడియా విభాగం పమ్మి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి.

# ముల్కనూరులో కేసీఆర్ బర్త్‌డే సెలబ్రేషన్స్

### తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక కేసీఆర్: బీఆర్ఎస్ నాయకులు



**భీమదేవరపల్లి/ఫిబ్రవరి 17 (జర్నలిస్ట్ వార్త):** మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు సందర్భంగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ సెంటర్‌లో మంగళవారం ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మండల సురేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ నాయకులు, జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుధీర్ కుమార్ మాట్లాడుతూ కేసీఆర్ కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాకుండా తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. రాష్ట్ర సాధన ఉద్యమం నుంచి పాలన వరకు ప్రతి దశలో ఆయన పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. తెలంగాణ ప్రజలకు నీళ్లు, నిధులు, నియామకాల్లో న్యాయం అందించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. అలాగే రైతుబంధు, మిషన్ భగీరథ, ఆరోగ్యశ్రీ విస్తరణ, గురుకుల పాఠశాలల స్థాపన వంటి సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లిన నాయకుడిగా కేసీఆర్ ఎప్పటికీ గుర్తుండిపోతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాడిశెట్టి కుమారస్వామి, మహేందర్ రెడ్డి, జక్కుల అనిత, అప్పని పద్మ, మాడుగుల అశోక్, రాజ్ కుమార్, ఎల్తూరి ప్రభాకర్, రాజిరెడ్డి, సర్పంచ్ అజయ్, కుమారస్వామి, రజనాచారి, నరేష్, చంద్ పాషా, కార్యకర్తలు, యువజన విభాగం సభ్యులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# “పుస్తకాన్ని దానం చేయండి” నినాదానికి స్పందన

**భీమదేవరపల్లి/ఫిబ్రవరి 17 (జర్నలిస్ట్ వార్త):** యువత భవిష్యత్తు నిర్మాణానికి పుస్తక దానం ఎంతో ఉపయోగకరమని భీమదేవరపల్లి గ్రామ సర్పంచ్ మాచర్ల కుమారస్వామి ఇచ్చిన “పుస్తకాన్ని దానం చేయండి భవిష్యత్తును నిర్మించండి” అనే నినాదానికి మంచి స్పందన లభిస్తోంది. ఈ నినాదాన్ని చూసి స్పందించిన గ్రామ వాస్తవ్యులు, ధర్మసాగర్ ప్రభుత్వ కళాశాలలో జూనియర్ లెక్చరర్‌గా పనిచేస్తున్న సాతురి ప్రభాకర్ మంగళవారం భీమదేవరపల్లి గ్రామపంచాయతీలో విద్యార్థుల కోసం పలు పుస్తకాలను అందజేశారు. తెలంగాణ చరిత్రతో పాటు పోలీస్ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అందించి గ్రామంలోని నిరుద్యోగ యువతకు ఉపయుక్తంగా



నిలిచారు. ఈ సందర్భంగా గ్రామ ప్రతినిధులు ఆయన సేవలను అభినందిస్తూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శనిగరం ఐలయ్య, వార్డు సభ్యుడు బొల్లంపల్లి శ్యామ్, ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎల్కపల్లి శ్రీనివాస్, పచ్చునూరి సునీల్, ఎల్కపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ముల్కనూరులో ఈనెల 21న మెగా ఉచిత వైద్య శిబిరం

**భీమదేవరపల్లి/ఫిబ్రవరి 17 (జర్నలిస్ట్ వార్త):** ప్రజల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా ఈ నెల 21వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలోని స్వాతంత్ర సమరయోధుల భవనంలో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ నాయకులు వెంకట్ నారాయణ గౌడ్ తెలిపారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్యాధికారి అప్పయ్య ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా స్థాయి నిపుణ వైద్యులతో పాటు వివిధ విభాగాలకు చెందిన ప్రత్యేక వైద్యులు హాజరై రోగులకు సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. శిబిరంలో రక్తపరీక్షలు తదితర ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు తదుపరి చికిత్స కోసం మార్గదర్శకాలు అందజేయనున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామానికి చెందిన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అధిక సంఖ్యలో హాజరై మెగా వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# కెసిఆర్ జన్మదినం సందర్భంగా టెన్త్ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



**ధర్మసాగర్/ఫిబ్రవరి 17 (జర్నలిస్ట్ వార్త):** కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినాన్ని పురస్కరించుకుని హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని తాటికాయల గ్రామంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు 'ఆల్ ఇన్ వన్' పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని కేసీఆర్ వీరాభిమాని, 8వ వార్డు సభ్యుడు పట్ల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ ననుబాల సోమక్క చంద్రమౌళి మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి సమాజం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. పదవ తరగతి విద్యార్థులు ప్రజ్ఞతో, పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామంలో విద్యాపట్ల ఆసక్తిని పెంపొందిస్తాయని ఆమె పేర్కొన్నారు.

పట్ల రమేష్ మాట్లాడుతూ కేసీఆర్ జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం తమకు గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు అందించడం ద్వారా వారి చదువుకు తోడ్పాటు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఫాతిమా మేరీ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామ యువకులు బొల్లెపాక రమేష్, పట్ల మహేష్, బొల్లెపాక ప్రవీణ్, బన్నీ, బిట్టు, శ్రీకాంత్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే నాగరాజు పొలిటికల్ మాస్టర్ స్ట్రోక్

## విక్రమార్కుడిలా పట్టుబట్టి విజయం సాధించిన నేత

## కింగ్ మేకర్‌గా సరికొత్త రికార్డు

## మరో ఎనిమిదేళ్లు అన్‌స్టాపబుల్ ఎమ్మెల్యే







**వర్ధన్నపేట/ఫిబ్రవరి17 (జర్నలిస్ట్ వార్త);**
రాజకీయ రణరంగంలో వ్యూహమే ఆయుధం పట్టుదలే విజయం. నియోజకవర్గ రాజకీయాల్లో ఎమ్మెల్యే నాగరాజు తనదైన శైలిలో చక్రం తిప్పారు. మున్సిపాలిటీ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పట్టు వదలని విక్రమార్కుడిలా ఆయన చేసిన కృషి ఫలించింది. ప్రత్యర్థుల ఎత్తుగడలను చిత్తు చేస్తూ, స్వతంత్రులను సమన్వయం చేసుకుంటూ మున్సిపాలిటీని కాంగ్రెస్ వశం చేయడంలో ఆయన సఫలీకృతులయ్యారు.

రాజకీయ చతురతతో ప్రత్యర్థులకు చెక్ పెట్టేశాడు.

ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచే నాగరాజు తన పొలిటికల్ నాలెడ్జ్ తో పావులు కదిపారు. బలమైన ప్రత్యర్థులు ఉన్న వార్డుల్లో కూడా అభ్యర్థుల ఎంపికలో ఆచి తూచి అడుగులు వేశారు. అసమ్మతి సెగలు తగలకుండా, క్యాడర్‌లో నూతనోత్సాహం నింపుతూ ఆయన చేసిన ప్రసంగాలు, క్షేత్రస్థాయి పర్యటనలు పార్టీకి అఖండ విజయాన్ని తెచ్చిపెట్టాయి. మున్సిపల్ పీఠాన్ని అధిరోహించడంలో ఆయన చూపిన చొరవ, రాజకీయ విశ్లేషకులను సైతం ఆశ్చర్యపరిచింది.

మరో ఎనిమిదేళ్లు 'అన్‌స్టాపబుల్'..

ఈ గెలుపుతో ఎమ్మెల్యే నాగరాజు బలం రెట్టింపు అయింది. నియోజకవర్గంలో ఆయనకున్న ప్రజాదరణ, క్యాడర్ మీద ఉన్న పట్టు చూస్తుంటే మరో ఎనిమిదేళ్లు తనే ఎమ్మెల్యే అన్న ధీమా సర్వత్రా వ్యక్తమవుతోంది. అభివృద్ధి పనుల మంజూరు, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపిస్తున్న వేగం చూస్తుంటే, రాబోయే మరో దఫాల్లోనూ ఆయనకు తిరుగులేదనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇదే తరుణంలో నియోజకవర్గ రాజకీయాల్లో మరో ఆసక్తికర మలుపు చోటుచేసుకుంది. ఒకప్పటి పోలీస్ బాస్, ప్రజాసేవ లక్ష్యంతో ఖాద్దర్ చొక్కా వేయడం ఇప్పుడు హాట్ టాపిక్. నిక్కచ్చిగా వ్యవహరించే అధికారిగా పేరున్న ఆయన, రాజకీయ క్షేత్రంలో అడుగుపెట్టడం సరికొత్త సమీకరణాలకు దారితీసింది. అధికారం అంటే కేవలం హోదా కాదు, ప్రజలకు జవాబుదారీతనం అని ఆయన చేస్తున్న రాజకీయం చర్చనీయాంశంగా మారింది.

ఎమ్మెల్యే నాగరాజు వ్యూహరచనలో నియోజకవర్గం లోని ఎదురులేని నాయకునిగా ప్రజాధరణ పొందుతున్న నాగరాజుపై ప్రజలు అభివృద్ధి ఆశలు మరింత పెరుగుతున్నాయి.

# కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయంలో చండీ హోమం



**భీమదేవరపల్లి/ఫిబ్రవరి 17 (జర్నలిస్ట్ వార్త):** కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి సమేత భద్రకాళి దేవాలయంలో అమావాస్య మంగళవారం సందర్భంగా ఘనంగా చండీ హోమం నిర్వహించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి పి. కిషన్ రావు ఆధ్వర్యంలో ప్రతి అమావాస్య రోజున కొత్తకొండలో చండీ హోమం, పౌర్ణమి రోజున హుస్నాబాద్‌లోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో చండీ హోమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత ఐదు ఆరు నెలలుగా ఈ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని, చండీమాత అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని దేవాలయ అధికారులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చక బృందం మరియు సిబ్బంది పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు చండీమాత ఆశీర్వాదాలు కలగాలని పూజలు చేశారు.



# ఆటోపై అభిమానం- విద్యపై అంకితభావం

## కె. చంద్రశేఖర్ రావు పట్ల విశ్వాసాన్ని సేవా కార్యక్రమంగా మలిచిన పట్ల రమేష్




**ధర్మసాగర్/ఫిబ్రవరి 17 (జర్నలిస్ట్ వార్త):**
ధర్మసాగర్ మండలంలోని తాటికాయల గ్రామానికి చెందిన పట్ల రమేష్ ఒక సాధారణ ఆటో డ్రైవర్. అదే సమయంలో గ్రామంలోని 8వ వార్డు సభ్యుడిగా సేవలందిస్తున్నారు. జీవనోపాధి కోసం ఆటో నడుపుతున్నప్పటికీ, తన అభిమాన నాయకుడైన కె. చంద్రశేఖర్ రావు పట్ల ఉన్న విశ్వాసాన్ని ప్రత్యేకంగా చాటుతున్నారు. తన ఆటో వెనుక భాగాన్ని కెసిఆర్ చిత్రాలతో అలంకరించి, నినాదాలతో ముస్తాబు చేయడం ద్వారా ఆయనపై ఉన్న అనుబంధాన్ని వ్యక్తపరుస్తున్నారు. గ్రామ వీధుల్లో ఆ ఆటో సంచరిస్తే, అది కేవలం ప్రయాణ సాధనం కాకుండా ఒక అభిమాని మనసు పలికే సందేశంగా మారుతోంది.

అయితే, పట్ల రమేష్ అభిమానం కేవలం నినాదాలకే పరిమితం కాలేదు. "నాయకుడిని ప్రేమించడం అంటే ఆయన చూపించిన మార్గంలో నడవడం" అనే భావనతో ఆయన ముందడుగు వేశారు. కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని తాటికాయల గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు 'ఆల్ ఇన్ వన్' పుస్తకాలను స్వయంగా పంపిణీ చేశారు. సాధారణ జీవితం గడుపుతున్న ఒక ఆటో డ్రైవర్, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని చేసిన ఈ సేవా కార్యక్రమం గ్రామస్థుల ప్రశంసలు అందుకుంది. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తూ, తమవంతు సహాయం చేయడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు పట్ల రమేష్ తెలిపారు. కార్యక్రమానికి హాజరైన గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు ఈ సేవను అభినందిస్తూ, వృత్తి ఏదైనా కావచ్చు కానీ మనసు పెద్దదైతే సమాజానికి మేలు చేయవచ్చని పేర్కొన్నారు. అభిమానం ఒక భావోద్వేగం మాత్రమే కాకుండా, అది సమాజానికి ఉపయోగపడే కార్యాచరణగా మారితేనే అసలైన విలువ ఉంటుందని తెలిపారు. తాటికాయల గ్రామంలో పట్ల రమేష్ చూపించిన ఈ ఉదాహరణ, నాయకుల పట్ల విశ్వాసాన్ని సేవా కార్యక్రమాల రూపంలో మలచాలనే స్ఫూర్తిని అందిస్తోంది.

# ప్రజల హక్కుగా సంక్షేమ పథకాలు ఉండాలి

## - బడ్జెట్‌లో మౌలిక వసతులకే పెద్దపీట వేయాలి

## - విశ్లేషకులు ఎన్.వేణుగోపాల్.. కేయూలో జాతీయ సదస్సు ముగింపు










**హన్మకొండబ్యూరో/ఫిబ్రవరి 17(జర్నలిస్ట్ వార్త):** సంక్షేమ పథకాలు పాలకుల దయాభిక్షలా కాకుండా ప్రజల హక్కుగా ఉండాలని ప్రముఖ రాజకీయ, ఆర్థిక విశ్లేషకులు, వీక్షణం ఎడిటర్ ఎన్.వేణుగోపాల్ అభిప్రాయపడ్డారు. కాకతీయ విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో పాపులిస్ట్ పాలసీస్ ఇన్ పోస్ట్-లిబరలైజేషన్ ఇండియా అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించిన జాతీయ సదస్సు మంగళవారం ముగిసింది. విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య అధ్యక్షతన జరిగిన ఈ ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాజకీయ పార్టీలు అధికార కాంక్షతో ఇచ్చే అనాలోచిత హామీల వల్ల దేశంలో సంక్షేమ రంగం సంక్షోభంలో పడుతోందని వేణుగోపాల్ ఆందోళన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల పట్ల పాలకులు అధికారంలో ఉన్నప్పుడు ఒకలా, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరోలా ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. బడ్జెట్‌లో పేదలకు అవసరమైన ఉచిత విద్య, వైద్యం, నివాసం వంటి మౌలిక అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సింది పోయి, కేంద్ర ప్రభుత్వం కేవలం మార్కెట్ ప్రయోజనాల కోసమే బడ్జెట్‌ను రూపొందించడం దేశాభివృద్ధికి శ్రేయస్కరం కాదని హెచ్చరించారు. ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎన్.సుకుమార్ మాట్లాడుతూ బడా కార్పొరేట్ వర్గాల బ్యాంకు రుణాలను మాఫీ చేసే ప్రభుత్వాలు, పేదల సంక్షేమాన్ని విస్మరించడం దుర్మార్గమన్నారు. ఈ సదస్సులో వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన 120 మంది ప్రతినిధులు తమ పరిశోధన పత్రాలను సమర్పించగా, సంబంధిత పుస్తకాలను అతిథులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రం, యూజీసీ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎం.మల్లికార్జున్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి.మనోహర్, బీఓఎస్ చైర్మన్ డాక్టర్ గడ్డం కృష్ణయ్య, రిటైర్డ్ ప్రొఫెసర్ జి.వీరన్న తదితరులు పాల్గొన్నారు.







# మండలంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు.

**బయ్యారం/ ఫిబ్రవరి 17(జర్నలిస్ట్ వార్త);**
మండల కేంద్రంలో బిఆర్ఎస్ జిల్లా , మండల నాయకులు అంగో శ్రీకాంత్ నాయక్, గంగుల సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం కేసిఆర్ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని రామాలయంలోపూజలు, పురోహితుడు కేసిఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని అర్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం టపాసులు పేల్చి సంబరాలు చేశారు. బస్టాండ్ సెంటర్ సమీపంలో కేకును కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏనుగుల ఐలయ్య,సునీల్ నాయక్, జరుపల శ్రీనివాస్, సంపత్, మురళీకృష్ణ ,సందీప్ ,ఉదయ్ , లెనిన్, లక్ష్మణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు





# అబద్ధపు హామీలతో గెలిచి..
# అక్రమాలకు తెరలేపుతారా?

## ఎమ్మెల్యే నాగరాజుపై మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ నిప్పులు



**డైవర్షన్ పాలిటిక్స్ లో కాంగ్రెస్ సిద్ధహస్తులు**

**వ్యక్తిగత దూషణలు మానుకోకపోతే తగిన బుద్ధి చెబుతాం**

**నైతికంగా గెలిచింది బీఆర్ఎస్ పార్టీనే.**

**ఇచ్చిన హామీ లు నెరవేరాచకపోతే**

**నీల దిస్తాం... ఎదురు తిరుగు తామ్...**

**రాజకీయం అనేది సేవ చేయడానికి,**

**వ్యక్తిగత కక్షలు తీర్చుకోవడానికి కాదు**



**వర్ధన్నపేట/ఫిబ్రవరి 17 (జర్నలిస్ట్ వార్త):** మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు మెజార్టీ స్థానాల్లో ఘనవిజయం సాధించడాన్ని జీర్ణించుకోలేక కాంగ్రెస్ నాయకులు అడ్డదారులు తొక్కుతున్నారని మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ధ్వజమెత్తారు. మంగళవారం వర్ధన్నపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే నాగరాజు తీరును ఆయన తీవ్రస్థాయిలో ఎండగట్టారు.

మున్సిపాలిటీలోని 7 వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు స్పష్టమైన మెజార్టీతో గెలిచారని, 12వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి అక్రమంగా గెలిచారని అరూరి ఆరోపించారు. లంబాడీలను భయభ్రాంతులకు గురిచేస్తూ రాజకీయం చేయడం సరికాదన్నారు. గెలిచిన వార్డుల్లో అదిక మెజారిటీ తో ప్రజలు వార్డు కౌన్సిలర్ లను గెలిపించారని,

ఓడిన వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గట్టి పోటీ ఇచ్చారు. నైతికంగా ఈ ఎన్నికల్లో గెలిచింది మేమే అని ఆయన స్పష్టం చేశారు. ఓడిపోయిన అభ్యర్థులు ప్రజలమధ్యలో ఉంటూ వార్డ్ సమస్యల పరిష్కారానికి ముందు వరుసలో ఉండాలని సూచించారు. బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి జరగలేదని ఎమ్మెల్యే నాగరాజు అనడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమని అరూరి మండిపడ్డారు. 6 గ్యారెంటీలు అని చెప్పి అధికారంలోకి వచ్చి, ఇప్పుడు ప్రజలను మోసం చేయడానికి కాంగ్రెస్ ఎంతకైనా తెగిస్తోంది. ఇచ్చిన హామీలు నెరవేర్చడం చేతగాక, ప్రజల దృష్టి మళ్లించడానికి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే అరూరి చెరువులను మింగేశామని, భూములను కబ్జా చేశారని ఆరోపిస్తున్న మీరు, గత రెండేళ్లుగా అధికారంలో ఉండి కూడా నాపై ఉన్న అక్రమాలను ఎందుకు నిరూపించలేకపోయారు? అని ఆయన నిలదీశారు. వ్యక్తిగత దూషణలు చేస్తూ సంస్కారం లేని రాజకీయం చెయ్యడం సరికాదన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే నాగరాజు తనకు పాత మిత్రుడేనని, ఎస్సైగా విధులు నిర్వహించినప్పటి నుండి తనకు సహచరుడిగా ఉండేవారని అరూరి గుర్తు చేశారు. ఇప్పుడు కనీస సంస్కారం లేకుండా చిన్నపిల్లాడిలా చిటికెలు వేస్తూ చిన్నమీదడు చితికినట్లు మాట్లాడుతున్నాడని అన్నారు.

మా మాజీ మంత్రి కేటీఆర్ ను టిల్లు అని పిలవడం నీ సంస్కారమా? మేము నిన్ను బుల్లగాడు అని అనగలము, కానీ మాకు విలువలు ఉన్నాయన్నారు. రారా పొర అంటూ ప్రస్తావిస్తే తిరిగి అనాల్సి వస్తుందని గుర్తు చేశారు.రాజకీయం అనేది సేవ చేయడానికి, వ్యక్తిగత కక్షలు తీర్చుకోవడానికి కాదు అని హితవు పలికారు. అరూరి రమేష్ చరిత్ర తెరిచిన పుస్తకం లాంటిదని తన ఆస్తులు, వ్యాపారాలపై వస్తున్న విమర్శలకు అరూరి ఘాటుగా సమాధానమిచ్చారు.

తాను 1991 నుంచే వ్యాపార రంగంలో ఉన్నానని, వ్యవసాయ కుటుంబంలో పుట్టి కష్టపడి ఈ స్థాయికి వచ్చానని తెలిపారు. రాజకీయ రంగంలో అడుగులువేసిన సమయంలో తాను అఫిడవిట్‌లో ఉన్న ప్రతి రూపాయి లెక్కలతో కూడుకున్నదేనని స్పష్టం చేశారు. గెస్ట్ హౌస్‌లలో కాలక్షేపం చేసిన చరిత్ర నాగరాజు దే అని అన్నారు. మేము అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ద్వారా వేలాది మందికి ఉపాధి కల్పించాం, ఫ్రీ కోచింగ్ ఇచ్చాం. పేదవాడిని ఆర్థికంగా ఆదుకునన్నారు, కార్యకర్తలకు కడుపు నిండా భోజనం పెట్టే అలవాటు మాది. నీలాగా బ్లాక్ మెయిలింగ్ చేయడం మాకు రాదు అని దుయ్యబట్టారు. పోలీసు యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకుని రాజకీయం చేయాలని చూడొద్దని అరూరి హెచ్చరించారు. ఇది ప్రజాస్వామ్యం, నీ పోలీసు రాజ్యం కాదు. సెటిల్‌మెంట్లు చేయడం మా రక్తంలో లేదు. చట్టాన్ని గౌరవిస్తాం, కానీ మాపై అక్రమంగా ఎదురు తిరిగితే సహించేది లేదని హెచ్చరించారు. నువ్వు ఒక వేలు చూపిస్తే, మూడు వేళ్లు నీ వైపు చూపిస్తాయన్నారు. మీ ఇంటికి ఎంత దూరమో మాఇంటికి కూడా అంతే దూరం అ న్నా ్న న్ ం గ్ తి మరిచిపోవద్దని అని అన్నారు.

ఇప్పటికైనా ఊకదంపుడు ఉపన్యాసాలు ఆపి, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చు అని డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో వర్ధన్నపేట నియోజకవర్గంలో ఐనోలు, కక్కిరాలపల్లి, పర్వతగిరి, ఎనుమాముల వంటి ప్రాంతాల్లో వందలాది డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించి ఇచ్చామని, వర్ధన్నపేటలో 100 పడకల ఆసుపత్రి,దోబిగాడ్, శ్మశాన వాటిక, డివైడర్, మియ్యవాకి, పార్కు, మార్కెట్, తదితర వాటిని మంజూరు చేయించామని ఆధారాలతో సహా వివరించారు. రెండున్నరేళ్లలో మీరు ఎన్ని ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చారో చెప్పండి అని సవాల్ విసిరారు. అభివృద్ధి కోసం తాము ఎప్పుడూ అండగా ఉంటామని, వ్యక్తిగత విషయాల్లోకి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదని అరూరి రమేష్ హెచ్చరించారు.

గత బి ఆర్ ఎస్ పార్టీ 10ఏండ్లలో ప్రముక అడ్వకేట్ శేఖర్ రావు పై 100 ఎకరాల్లో ప్రభుత్వ చెరువు స్థలం ఉందని, తాము అక్రమించుకోవడ వల్లనే కొండారెడ్డి చెరువు కట్ట కూలిపోయి, 100ఎకరాలు నష్టపోయాయని, చాలామంది శేఖర్ రావు పై చర్యలు తీసుకోవాలని, తమ దృష్టికి వచ్చిన ఎప్పుడు తమపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవిషయం తమకుకూడ తెలుసన్నారు. చెరువు కట్ట అభి వృద్ధి కోసం కోట్ల రూపాయల నిధులను తెచి అభి వృద్ధి చేసిన విషయాని గుర్తు చేశారు. మాజీ జడ్పీటీసీ పాలకుర్తి సారంగపాణి గతంలో తమతో కలిసి రాజకీయంగా పనిచేశాడని తనుకూడా తమ మనిశేనని, తను మొదట జడ్పీటీసీ, రెండో మారు కొత్తగా మున్సిపాలిటీ ఇంతరువాత తమ సతీమణి కాన్సిలర్ గా ప్రజలకు సేవచేశారన్నారు. పాలకుర్తి సారంగపాణి గతంలో ఎస్సై, నో సి ఐ నో నోటికొచ్చినట్లు తిడితే రాయపర్తి స్టేషన్ లో ఏమే గాని తిప్పుకుంటూ పోలీసులు ఇష్టం వచ్చినట్లు కొడితే వెంటనే జిల్లా పోలీస్ అధికారుల వద్దకు పోయి స్టేషన్ నుండి బయటకు తీసుకొని వచిన్న సందర్భాని మీడియముందు వివరించారు.

సారంగా పాణి చైర్మన్ గా ఉండటం, స్వతంత్ర అభ్యర్థిగా ఉన్న శోభారాణి వైస్ చైర్మన్ గా ఉండటం తమకేం ఇంబంధి లేదని వారు ఇద్దరు గతంలో తమ పార్టీ వారేనని గుర్తు చేశారు.

ఎమ్మెల్యే ఎన్నికలలో ఇంటికగీతలు పెట్టుకొని పైసలు కావాలని తిరిగిన నువ్వు 2 సంవత్సరాలలో 8 కోట్లు పెట్టి కొన్న ఇళ్లు ఎక్కడిదన్నారు

వర్ధన్నపేట నియోజవర్గం లో ఉన్న ఇసుక మాఫీ వద్దనుండి లక్షల రూపాయలు పర్సంటేజీ తీసుకొని కొత్తగా హన్మకొండలో ఇల్లు కొనుగోలు చెయ్యలేదని, వ్యాపారం చేసి రాజకీయానికి రాకముందే రెండంతస్తుల బిల్డింగ్ కట్టుకున్నానని , బేసిగ్గా తాను వ్యాపారం చేసి సంపాదించుకొని, ప్రజా సేవకు ఖర్చు పెడతానని తెలిపారు. తమ హయంలోని 10 సంవత్సరాల కాలంలో పార్టీ లకు అతియుతంగా అభి వృద్ధి, కాంట్రాక్ట్ పనులను బి జె పి పార్టీ, కాంగ్రెస్ పార్టీ, ప్రతి ఈ నాయకులకు

అందించిన విషయాన్ని తెలుసుకోమని చెప్పారు.

పర్వతగిరి మండలంలో అనీల్ రావు ప్రభుత్వ, అసైన్డ్ భూముల కబ్జాలు చేశారని తమ వద్ద భూములు ఉన్నవని అనేక మంది తమ దృష్టికి తీసుకు వచ్చిన ఎన్నడు తమపై, తమ భూముల విషయంలో కాంట్రవర్సీ రాజకీయం చేయలేదన్నారు. వర్ధన్నపేటను ముస్పాలిటీ చెయ్యమన్నది మీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వరద రాజేశ్ రావేనని, అన్నారు. మీ నాయకులే. రియల్ ఎస్టేట్ చేస్తున్నారని 4 వార్డ్ లో ప్రచారం చేసి లక్షల రూపాయలు పంపిణీ చేసింది సింగల్ అన్నది అందరికీ తెలిసిందన్నారు. మీ నాయకులు చాలా ఎక్కువచేస్తున్న ఇప్పటి వరకూ మా బి ఆర్ ఎస్ శ్రేణులు ఏ ఒక్కవిషయంలో దురుసుగా ప్రవర్తించలేదని అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలను

ప్రజలు గమనిస్తూ ఉన్నారని తగిన సమయంలో బుద్ధి చెబుతున్నారని అని అన్నారు.

తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా పళ్లు పంపిణీ చేశారు. తాము ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, నూతనగా ఎన్నికైన కౌన్సిలర్ లు, తదితరులు ఉన్నారు.



